జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 22-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 462 పేజీలు: 4 వెల : రూ.7



సెప్టెంబరు నెలలోనే పెద్ద ఎత్తున గంజాయి రవాణాదారులను జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈనెల 3న 16 కేజీల గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని, 7న 8 కేజీల గంజాయి తరలిస్తున్న ముగ్గురిని,10న 10 కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పలాస రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద కాశీబుగ్గ పోలీసులు పట్టుకున్నారు. అలాగే 13న ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురి నుంచి 5 కేజీల గంజాయిని ఇచ్ఛాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 16న ఎం.తోటూరు సమీపంలో రైల్వే ఎల్‌సీ గేటు వద్ద 11 కేజీల గంజాయితో ఇద్దరిని ఇచ్ఛాపురం పోలీసులు పట్టుకున్నారు. అదేరోజున 16 కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరు కాశీబుగ్గ పోలీసులకు పట్టుబడ్డారు.



# గంజాయి మూలాలపై.. నిఘా ఏదీ?

- * ఒడిశా నుంచి ఆంధ్రాకు రవాణా
- * నిత్యం పట్టుబడుతున్న గంజాయి తరలింపుదారులు
- * రవాణా చేస్తున్నది యువకులు, మహిళలే
- * పోలీసులకు తలనొప్పిగా మారిన గంజాయి

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబర్ 21 (వార్త):** ఒడిశాలో పుట్టిన గంజాయి వనం.. సిక్కోలు జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిపోతోంది. గంజాయి పండిస్తున్న, విక్రయిస్తున్న వారు వినూత్న ఆలోచనలు, మార్గాల ద్వారా ఆంధ్రా పోలీసులకు పట్టుబడకుండా ఏమేమి చేయాలో అవన్నీ చేస్తునే ఉన్నారు. ఒడిశా సాగుదారుని నుంచి రూ.1,500లు, రూ.2,000ల ధరకు కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో డిమాండ్ ఆధారంగా రూ.50 వేల వరకు విక్రయాలు చేస్తున్నారు. కొందరు యువత గంజాయి మత్తులో, మరికొందరు తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించుకునేందుకు, ఇంకొందరు పేదరికం, చాలామంది నిరక్షరాస్యులకు చట్టంపై అవగాహన లేకపోవడం, వ్యసనాలకు గురికావడం వల్ల గంజాయి సాగుదారులు, విక్రయదారుల వలలో చిక్కుకుని గంజాయిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడి కటకటాల్లోకి వెళుతున్నారు. జిల్లాలోని అన్ని రైల్వేస్టేషన్లలో నిఘా పెంచిన పోలీసులు, జీఆర్పీలు, గంజాయి మూలలపై మాత్రం నిఘా అంతంత మాత్రంగానే ఉందన్న విమర్శలు లేకపోలేదు. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నాటుసారా నిర్మూలనకు ఇరు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి అరికట్టేవారు. గంజాయిని అడ్డుకునేందుకు అటువంటి చర్యలు చేపడితే సత్ఫలితాలు వస్తాయని కొందరు చెబుతున్నారు.



## తరలిస్తున్నది.. యువత, మహిళలే!

ఒడిశా నుంచి శ్రీకాకుళం జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్న వారిలో ఎక్కువగా యువత, మహిళలే ఉంటున్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు చెకింగ్ అధికమైంది. రైళ్లలో సైతం రైల్వే పోలీసులు నిఘా పెంచారు. ప్రతి రైలును క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అయితే దీంతో గంజాయి సాగు, తరలింపుదారులు.. మహిళలతోనే గంజాయి రవాణా చేయిస్తున్నారు. మహిళలను పోలీసులు తనిఖీ చేయరని భావించి వారినే ఈ పనికి ఉసిగొలుపుతున్నారు. ఇటీవల గంజాయితో పట్టుబడిన వారిలో అధికంగా మహిళలే ఉన్నారు.

## ఐదుగురు గంజాయి తరలింపుదారుల అరెస్టు



**పలాస:** కాశీబుగ్గ పోలీస్టేషన్ పరిధిలో మూడు వేర్వేరు కేసుల్లో ఐదుగురు గంజాయి స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 84.81 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ మీడియాకు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం రాయఘడ జిల్లా గోయిబంద గ్రామానికి చెందిన గంట జైశ్వా, సర్గిగూడ గ్రామానికి చెందిన స్వప్న బిబ్హార్‌లు గంజాయి పండిస్తూ మహారాష్ట్రలో విక్రయిస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడంతో స్వప్న, జైశ్వాలకు గంజాయి తీసుకొని వెళ్లి షోలాపూర్‌లో ఉంటున్న మోహన్ రోహిదాస్‌కు ఇస్తే రూ.20వేలు ఇస్తానని ఒప్పించింది. దీంతో 40.24 కిలోలు గంజాయిని గుణుపూర్ నుంచి పలాస వరకూ బస్సులో వచ్చి.. అక్కడి నుంచి పలాస రైల్వే స్టేషన్‌కు తీసుకువస్తూ ఎస్ఐ ఆర్.నర్సింహమూర్తికి పట్టుబడ్డారు. అలాగే అన్నాచెల్లెలు గాయత్రి అనీఫ్, సుభాష్‌లు 28.86 కిలోల గంజాయిని చెన్నై తరలించేందుకు శనివారం రాత్రి పలాస రై ల్వేస్టేషన్‌కు వచ్చారు. వీరు అనుమానాస్పదంగా కనిపించడంతో కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి వారి బ్యాగులు తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. అలాగే ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా కాంతాసురు గ్రామానికి చెందిన లలితమాఝి అనే మహిళ 15.71 కిలోల గంజాయి తరలిస్తు కాశీబుగ్గ ఎస్ఐ ఆర్.నర్సింహమూర్తికి పట్టుబడింది.






# బరితెగిస్తున్నారు.. బెదిరిస్తున్నారు!

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 21 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని నాగావళి నది సమీపాన క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్లో సమాధులను తవ్వే పనిలో ఆ నలుగురు పాస్టర్లు చూపే అత్యుత్సాహం.. క్రైస్తవ సమాజానికి ఒక్కసారి ఉలిక్కిపడినట్టు చేసింది. ఆ నలుగురు పాస్టర్లు శ్రీకాకుళం బరియల్ గ్రౌండ్‌లో ఆదివారం తవ్వేసిన సమాధులపై మొక్కలు నాటడం గొప్ప సమాధి సేవగా భావిస్తున్నారు. ఇందుకు జిల్లా నలుమూలల నుండి శ్రీకాకుళం నగరానికి సంబంధం లేని ఆమదాలవలస, సరుబుజ్జిలి, కోటబొమ్మాళి, నందిగాం, పలాసాల నుంచి మరికొంతమంది పాస్టర్లతో ఇటు బరియల్ గ్రౌండ్లో, అటు పోలీస్ స్టేషన్లో హల్చల్ చేశారు. ఇది సరైన చర్చ కాదని శ్రీకాకుళం నగరంలోని ఎస్ఎంయూపీఎఫ్, మండల, అర్బన్ పాస్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నలుగురు పాస్టర్లు అతి చేస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ నలుగురు పాస్టర్లు బరితెగింపుపై ఎవరైనా ప్రశ్నించే వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నట్టు తెలిసింది. చివరికి స్థానిక నాయకులపై, పోలీసులపై కూడా ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. తమ పూర్వీకుల సమాధులను తవ్వేయడంతో పలువురు ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాధులను తవ్వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బహిరంగంగానే కోరుతున్నారు.

* ఆ నలుగురు పాస్టర్ల అత్యుత్సాహం * చదును చేస్తామంటూ.. సమాధులను తవ్వేశారు * మొక్కలు పీకడం, నాటడం పేరిట విధ్వంసం * శ్రీకాకుళానికి సంబంధం లేని పాస్టర్లతో శ్రీకాకుళం బరియల్ గ్రౌండ్లో హల్‌చల్ * ఉలిక్కిపడిన క్రైస్తవ సమాజం * కేసులు కాకుండా నాయకులు, పోలీసులపై ఒత్తిడి



## ఆలయ పరిశుభ్రతపై ఈవోపై ఆర్డీవో ఆగ్రహం

**కోటబొమ్మాళి, సెప్టెంబరు21(వార్త):** స్థానిక కొత్తమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని పలు మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణపై టెక్కలి ఆర్డీవో ఎన్.కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావుతో కలిసి ఉత్సవ ఏర్పాట్లును ఆదివారం పరిశీలించారు. టెక్కలి డీఎల్పీవోను పిలిపించి 10మంది కార్మికులను నిత్యం ఆలయ పరిసర ప్రాంతాల్లో శుభ్రపరుచుతూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం క్యూలైన్లు, క్రీడా మైదానం, వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. వారి వెంట సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు వి. సత్యన్నారాయణ, కోటబొమ్మాళి మండల టీడీపీ అధక్షుడు బోయిన రమేష్ ఉన్నారు.





## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**శ్రీకాకుళం, సెప్టెంబరు 21(వార్త):**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్రృవర్తనతో నడుచుకోవాలని శ్రీకాకుళం రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు అన్నారు. రౌడీ షీటర్లు లకు కౌన్సెలింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని సత్రృవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కుట్ర



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు21(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడ్డాయని ఆ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతీ దివ్య అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం వేసిన బాటలో వచ్చినా, వాటిని తాము చేసిన పనులను ప్రైవేటైజేషన్ వైపు మళ్లిస్తోంద న్నారు. ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. ప్రజల కోసం స్థాపించిన కాలేజీలు, ఇప్పుడు లాభాల కోసం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తే, పేద వాడికి వైద్య విద్య, సేవలు అందుబాటులో ఉండవన్నారు. ఇది ప్రజ లను ద్రోహం చేయడమేనని అభిప్రాయపడ్డారు. ప్రజలకు హక్కుగా ఇచ్చిన ఆరో గ్యాన్ని చదువు అవకాశాలను అమ్మే ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పేది ప్రజలేనని అన్నారు.

## కోమర్తి రహదారిపై ప్రమాదం



**నరసన్నపేట/జలుమూరు, సెప్టెంబర్ 21(వార్త):** నరసన్నపేట మండలం కోమర్తి వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే, నరసన్నపేట నుండి శ్రీకాకుళం వైపు వెళుతున్న లారీని, వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి గాయాలు కావడంతో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలాకి మండలం తలసముద్రం గ్రామానికి చెందిన పి.శ్రీను, సంతోషికి గాయాలయ్యాయి.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

**మందస, సెప్టెంబరు 21(వార్త):**గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారని మందస ఎస్ఐ కె.క్రిష్ణప్రసాద్ చెప్పారు. మందస మండలంలోని కొర్రాయిగేటు సమీపంలోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మరణించాడని తెలిపారు. మృతుడు బిక్షగాడు అయి ఉంటాడని అనుమానిస్తున్నామన్నారు. రిమ్స్ మృతదేహం ఉందని, కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరయినా ఉంటే గుర్తించాలన్నారు.

## అల్లిమెరకకాలనీలో వేధిస్తున్న మంచినీటి సమస్య

**మందస, సెప్టెంబరు 21(వార్త):**ఆ గ్రామం ఎక్కడో మారుమూల ప్రాంతంలో లేదు. గిరిజన ప్రాంతం అసలే కాదు. జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉంది. కానీ వారికి మంచినీటి సమస్య వేధిస్తోంది. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో వారంతా నిరసన తెలుపుతున్నారు. మందస మండలంలోని మకరజోల పంచాయతీ అల్లిమెరకకాలనీ గ్రామంలో సుమారు 70 సంవత్సరాల కిందట పూర్వీకులు తవ్వించిన బావి ఉంది. సుమారు 75కుటుంబాలు తాగునీటికి ఈ బావి పైనే ప్రధానంగా ఆధారపదుతున్నారు. ఎన్నో ఏళ్లుగా మంచి నీరు అందిస్తున్న ఈ బావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఇది గత ఐదు సంవత్సరాలుగా చిన్నచిన్నగా కూలి పోయే సూచనలు కనిపించడంతో ఆ గ్రామ నాయకులు పెద్దలకు తెలియజేశారు. తాగునీరు లభించక ప్రజలు దూర ప్రాంతాల నుండి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం అందించిన పైప్ లైన్ ఉన్నప్పటికీ, కాలనీలో నీటి కనెక్షన్ ఇవ్వలేదు. కొంతమంది నాయకులు బావిని బాగు చేసి, మంచి నీరు అందిస్తామని హామీలు ఇచ్చారని వార్డు మెంబర్ నక్క రామారావు చెప్పారు. నేటికీ ఎటువంటి పనికి జరగకపోవడంతో తమను ఆదుకుంటున్న ఏకైక బావి నిరుపయోగంగా మారుతోందన్నారు. మాకు చాలామందికి నీరు సదుపాయం లేదని, పెద్దలు, మండలస్థాయి పెద్దలు, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. కాగా, బావిలో మూగజీవులు, పిల్లలు, వృద్దులు పడిపోయే అవకాశం ఉందని, చుట్టుపక్కల రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.



# ఉద్యోగులను విస్మరించడం తగదు

* సకాలంలో ఆర్థిక ప్రయోజనాలు కల్పించండి * విజయవాడలో అక్టోబర్7న ఫ్యాప్టో ధర్నా
* ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ * కరపత్రం ఆవిష్కరణ




**హిరమండలం, సెప్టెంబర్ 21(వార్త):** ప్రభుత్వం ఐదేళ్ల పదవీకాలంలో నాలుగోవంతు కాలం పూర్తి చేసుకున్నా కూడా ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి ఒక్క పైసా ప్రయోజనం కల్పించలేదని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం ఎస్టీయూ నాయకులు శ్రీకాకుళం దాసరి క్రాంతి భవన్‌లో అందుబాటులో ఉన్న కార్యవర్గ సభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమకు అదనపు ఇంక్రిమెంట్లు, బోనస్‌లు కావాలని అడగడం లేదని తమకు న్యాయంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలనే సకాలంలో చెల్లించాలని అడుగుతున్నారని వాటిని కూడా చెల్లించకపోవడం ఉద్యోగులను మోసం చేయడం కాదా? అని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. దేశంలో అధిక మొత్తంలో పెట్టుబడులను మనమే ఆకర్షిస్తున్నామని దేశంలోకెల్లా అత్యధిక వృద్ధిరేటు నమోదులో మనమే ఉన్నామని పదేపదే చెప్పుకునే ముఖ్యమంత్రి మరి ఉద్యోగులకు న్యాయంగా రావలసిన ప్రయోజనాలకు ఎందుకు గండి కొడుతున్నారని ప్రశ్నించారు. అధికారం చేపట్టి 16 నెలలు గడిచినా ఉద్యోగులతో ఇంత వరకూ ఒక్కసారి కూడా సమావేశము కాలేకపోయారని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఒక సంక్రాంతి ఒక దీపావళి రెండు దసరాలు వెళ్లి పోయినా ఉద్యోగులకు మాత్రం పండగ ఆనందం లేదన్నారు. రెండు సంవత్సరాల డీఏలు పెండింగ్లో ఉన్నాయని కనీసం ఈ దసరా కానుకగానైనా ఒక డిఎ చెల్లించి ఉద్యోగులకు పండగ ఆనందం కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతీ నెల మూడో శనివారం నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను ఉత్సవ విగ్రహాలలా కూర్చోబెట్టి కేవలం డిజిటల్ వీడియోలు చూడడానికే పరిమితం చేశారని, సబ్జెక్టు కాంప్లెక్సు అయితే ఒకరిద్దరితో మరీ పేలవంగా జరుగుతున్నాయని పైగా ఒక పూట అంతా హడావిడిగా ఇటు పాఠశాలకు అటు క్లస్టర్‌కు పరుగులు తీయడమే తప్ప కాంప్లెక్స్ సమావేశాలు ఏవీ ఉపయోగకరంగా లేవన్నారు. అలా కాకుండా పూర్తిగా ఒక రోజు పెట్టి సబ్జెక్టు ఉపాధ్యాయులకు మండల స్థాయిలో ఒక దగ్గర ఎలిమెంటరీ లెవెల్లో ఆయా క్లస్టర్ లెవెల్లో పూర్తిగా ఒకరోజు శాశ్వత రిసోర్స్ పర్సన్ డిప్యూటేషన్‌పై కేటాయించి ఇంకా సమర్థవంతంగా కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పెండింగ్ సమస్యల పరిష్కారానికై అక్టోబర్ 7న ఫ్యాప్టో తలపెట్టిన విజయవాడ ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ,చింతల రామారావు, బి.ఇందిర,డీవీఎన్ పట్నాయక్, సంగమేశ్వరరావు, కామేశ్వరరావు, పలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేవరశెట్టి మార్కండేయులు దాతృత్వం

* నరసింహాస్వామి ఆలయానికి టైల్స్ వితరణ

**మందస, సెప్టెంబరు 21(వార్త):**మందస పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, ఆధ్యాత్మికవేత్త, సోషల్ వర్కర్ దేవరశెట్టి మార్కండేయులు దాతృత్వం కొనసాగుతోంది. పలు ఆలయాలు, స్వచ్ఛందసంస్థలు, సమాజహితమైన కార్యక్రమాలకు సాయమందిస్తున్న మార్కండేయులు రాజుల కాలంనాటి ఆలయానికి కూడా సాయమందించారు. మందస పట్టణంలో సుమారు 300 ఏళ్ల క్రితం శ్రీనరసింహాస్వామి



దేవాలయం నిర్మించారు. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో కొంతమంది దాతలు ఆలయ ముందు భాగాన్ని బాగు చేశారు. అయితే, ఆలయం



చుట్టు పక్కల భక్తుల ప్రదక్షణకు సమస్య ఏర్పడింది. ఈ సమస్య మార్కండేయులుకు చేరడంతో ఆయన తక్షణమే స్పందించి, ఆలయం చుట్టూ సుమారు రూ.80వేలతో టైల్స్ వేయించారు. ఈ నిర్మాణంతో ఆలయం చుట్టూ అందంగా కనిపించడంతో పాటు భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయడానికి మార్గం సుగమం అయ్యింది. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు ప్రదేశ్ కుమార్ త్రిపాఠి, కొర్ల నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మందస మండల యూనిట్ కు మార్కేండేయులు మైక్ సెట్(సౌండ్ సిస్టమ్) అందజేశారు. సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన ఆయనను ఘనంగా సన్మానించారు. ఇటీవల దేవరశెట్టి మార్కండేయులు చూపిస్తున్న దాతృత్వంపై ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

# జేబీటీలో గురజాడ జయంతి వేడుకలు



**సారవకోట/జలుమూరు, సెప్టెంబర్21 (వార్త):** దేశమంటే మట్టి కాదోయి.. దేశమంటే మనసులోయ్ అని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కవితలను రచించిన మహామహుడు గురజాడ అప్పారావు 163వ జయంతి వేడుకలు సారవకోట మండలం అవలింగి జేబీటీ కాన్వెంట్‌లో ఆదివారం నిర్వహించారు. గురజాడ అప్పారావు చిత్రపటానికి పాఠశాల వ్యవస్థాపకులు జోగి మహంతి మోహన్ గాంధీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గాంధీ స్మారక భవనంలో..

అభ్యుదయ కవి గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాలు ఆదివారం సారవకోట గాంధీ స్మారక భవనం, శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి గ్రంథాలయ అధికారి జెన్ని నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉపాధ్యాయులు జె.కె.ఎస్.పట్నాయక్, గ్రంథాలయ సహాయకులు రామకృష్ణ, పాఠకులు ముచ్చేటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నేటి నుంచి అంబుగాంలో
# దుర్గామాత మహోత్సవాలు



**మందస, సెప్టెంబరు 21(వార్త):** అంబుగాంలో ఈ నెల 22నుండి నుండి అక్టోబర్ 2వరకు దుర్గామాత నవరాత్రి మహోత్సవాలు, 17వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్టు జైభవాని మోటార్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, అంబుగాం గ్రామ ప్రజలు తెలిపారు. ప్రతీ రోజు పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. కార్యక్రమాలలో పాల్గొని, దుర్గామాత తీర్థ, ప్రసాదాలను స్వీకరించి, కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల్లో..
# విజయఢంకా మోగిద్దాం

* రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు
* నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

**పలాస, సెప్టెంబరు21 (వార్త):** అందరం సమన్వయంతో ముందుకు వెళదాం.. స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయఢంకా మోగిద్దామని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు పిలుపునిచ్చారు. పలాస ఎమ్మెల్యే శిరీష క్యాంపు కార్యాలయంలో పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి యార్లగడ్డ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్నా అధిష్టానం దృష్టిలో పెట్టాలని, పార్టీకి కార్యకర్తలే మూలస్తంభమని తెలిపారు. వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత నాయకులకు ఉందన్నారు.

### ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

రాబోయే స్థానిక ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌స్థాయి బాధ్యులు సిద్ధంగా ఉండాలని నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి అన్నారు. నాయకులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని చేపట్టేబోయే కార్యాచరణ గురించి వివరించాలని శ్రేణులకు సూచించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో



ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనన్నారు. పలాస నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలందరూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కార్యక్రమాలను, అభివృద్ధిని వివరిస్తూ పని చేయాలని శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం నిరంతరం తపించే నాయకురాలని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, గ్రామస్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఏడీఆర్‌ఎంకు వే టు సక్సెస్ సంస్థ సన్మానం

**మందస, సెప్టెంబరు 21(వార్త):** వాల్తేరు డివిజన్ ఏడీఆర్‌ఎంగా పదోన్నతి పొందిన కుందు రామారావుకు వే టు సక్సెస్ సంస్థ వ్యవస్థాపకుడు చీడి దామోదరరావు సన్మానించారు. ఎర్రముక్కాం గ్రామానికి చెందిన కుందు రామారావుకు కుటుంబ సభ్యులు, అభిమానులు స్వాగతం పలికారు. గుంటూరు విజయవాడ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రామారావు వృత్తి పట్ల, నిబద్ధత క్రమశిక్షణతో పని చేసి, భారతీయ రైల్వే బుల్లెట్ ప్రూఫ్ రైల్వేల అధ్యయనం కొరకు జపాన్ వెళ్లి భారతీయ రైల్వే వ్యవస్థను క్షుణ్ణంగా వివరించి భారతీయ గొప్పతనాన్ని రామారావు చాటి చెప్పారు. ఈ తరుణంలో వాల్తేరు డివిజన్ ఏడీఆర్‌ఎంగా పదోన్నతి పొందినందుకు చాలా ఆనందంగా ఉందని దామోదరరావు, భానుమతి దంపతులు తెలిపారు. అనంతరం దామోదర్ మాట్లాడుతూ మా కుటుంబం పట్ల రామారావు చూపించినటువంటి ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివన్నారు. రామారావుకు, కుటుంబ సభ్యులకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. వే టు సక్సెస్ లాంటి సంస్థలో రామారావు లాంటి ఉన్నతమైన వ్యక్తి ఉండటం సంస్థ అదృష్టమని, వే టు సక్సెస్ సంస్థ కి ఎల్లప్పుడూ తమ వంతు సహాయసహకారాలు చేస్తున్నారని దామోదరరావుతో పాటు మిగతా సభ్యులు తెలిపారు. అనంతరం భానుమతి, దామోదరరావు దంపతులు ఆనంద భాష్పాలతో రామారావు ఆశీర్వాదాలు తీసుకుని సత్కరించారు. వే టు సక్సెస్ సంస్థ ఇంకో ఎన్నో విజయాలను సాధించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని రామారావు తెలిపారు.

## ఏకగ్రీవంగా రెవెన్యూ అసోసియేషన్ ఎన్నిక




**వీరఘట్టం, సెప్టెంబరు 21(వార్త):** సబ్ కలెక్టర్ కార్యాలయంలో పాలకొండ రెవెన్యూ డివిజన్ అసోసియేషన్ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికల అధికారిగా కలెక్టరేట్ ఏవో జి శ్రీరామ్ మూర్తి, పార్వతీపురం డిటి ప్రసాద్‌రావు, పరిశీలికులుగా బలిజిపేట తాసిల్దార్ పి.బాలమురళీకృష్ణ వ్యవహరించారు. ఎన్జీవో డివిజన్ గౌరవ అధ్యక్షులు లిల్లి పుష్పనాదం దగ్గరుండి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిపించారు. డివిజన్ అధ్యక్షులుగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో ఎం.సావిత్రి, కార్యదర్శిగా పాలకొండ తాసిల్దార్ కార్యాలయం సిఎస్డిటి పి సన్యాసిరావు, పాలకొండ హెచ్ డి టి ఎం ఎన్ ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులుగా కురుపాం హెచ్ డి టి సురేష్ కుమార్, జి ఎల్ పురం హెచ్ డిటి ఎన్ శేఖరం, సీతంపేట ఆర్ ఎస్ డి టి కే శ్రీవిద్యల, ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. జియ్యమ్మ వలస జూనియర్ సహాయకులు ఆర్ మనోహర్, భామిని ఆర్ ఐ పి మణిప్రభ, పాలకొండ ఆఫీస్ సబార్డినేటెడ్ మీనాక్షి లు జాయింట్ సెక్రెటరీలుగా నియమితులయ్యారు. సీతంపేట వి.గణేష్ బాబు కోశాధికారిగా, పాలకొండ ఎలక్షన్ జూనియర్ సహాయకులు ఎన్.ఆశ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. వీరఘట్టం తహశీల్దార్ సాయి కామేశ్వరరావును జిల్లా రెవెన్యూ కార్యదర్శిగా నియమించాలని కోరుతూ డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ తరపున ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## పరిసరాల పరిశుభ్రం.. ప్రతి ఒక్కరి బాధ్యత

**టెక్కలి, సెప్టెంబరు 21 (వార్త):** గ్రామీణ ప్రాంతాల నుండి దేశ వ్యాప్తంగా ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా మార్చడమే స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యమని బీజేపీ టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా టెక్కలి మండలంలోని 93,150,151 పోలింగ్ బూత్‌లకు సంబంధించి మేఘవరం, విక్రంపురం, తిర్లంగి గ్రామాలలో ఉన్న ఆలయాలను, పరిసర ప్రాంతాలను బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సమీపంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఈ స్వచ్ఛ భారతి ముఖ్య లక్ష్యమన్నారు. మన పరిసరాలు, ఇల్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. దీంతో దోమలు దరిచేరవని, వ్యాధులు రావని, అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. స్వచ్ఛభారత్ అభియాన్ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజ్, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి, నియోజవర్గ నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు, జనరల్ సెక్రెటరీలు నేతింటి రాజారావు, ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్, సంపత్ రావు రమేష్, వడిస బాబురావు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషి చేయాలి

* ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 21(వార్త):** ప్రపంచ శాంతి పరిరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతియుత పరిస్థితులను పెంపొందించే లక్ష్యంతో ప్రతియేటా సెప్టెంబర్ 21 అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు. శాంతి మార్గం ద్వారానే దేశ ప్రగతి సాధ్యమని, శాంతి అంటే సంఘర్షణ లేకపోవడం మాత్రమే కాదని, పరస్పర అవగాహన, సహకార స్ఫూర్తితో విభేదాలను పరిష్కరించుకోవడం, మంచి భాగస్వామ్య ప్రక్రియలు, మొదలైనవన్నీ ఇందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ఇది




హక్కులను పరిరక్షిస్తూ మానవ సంబంధాల బలోపేతంపై దృష్టి సారిస్తుందన్నారు. విద్య ద్వారా, హింస వల్ల కలిగే నష్టాలు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, సామరస్యం, పరస్పర గౌరవం ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమం ఇస్కఫ్ రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు ఎంవీ మల్లేశ్వరరావు, ఇస్కఫ్ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి, ఇందిరా ప్రసాద్, జోగినాయుడు, స్టార్ వాకర్స్ క్లబ్, బాలల హక్కుల పరిరక్షణ వేదికల రాష్ట్ర అధ్యక్షులు గురుగుబెల్లి దామోదరరావు, జిల్లా శాఖ కన్వీనర్ బెందాలం వరలక్ష్మి లవ్‌ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఇస్కఫ్ ఉపాధ్యక్షులు సీపాన రామారావు, జాయింట్ సెక్రెటరీ దిబ్బ ప్రసాదరావు, విశ్వశాంతి సంఘ సభ్యులు, స్టార్ వర్కర్స్ క్లబ్ శ్రీకాకుళం శాఖ సభ్యులు, గుప్త, యువ రచయితల వేదిక జిల్లా శాఖ కన్వీనర్ టి.ఎర్రమ్మ, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

**జి.సిగడాం, సెప్టెంబర్ 21 (వార్త):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని బీజేపి జి.సిగడాం మండల అధ్యక్షులు పైల విష్ణుమూర్తి అన్నారు. ఆదివారం టంకాల దిగ్గువలస, సీతంపేట, గేదేలపేట, మద్రివలస, పెంట, నాగులవలస గ్రామాల్లో సేవా పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. పెంట గ్రామంలో కూటమి నాయకులతో కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. నక్కపేట గ్రామంలో విద్యార్థులకు భగవద్గీత ద్వారా మంచి విద్యాబుద్ధులను నేర్పుతున్న వ్యక్తిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. దేశ అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బురాడ వెంకట రమణ, జిల్లా కార్యదర్శి వర్జపర్తి రఘురాం, బీజేపీ సభ్యులు సర్పంచ్ సాకేటి నాగరాజు, ముద్దాడ గౌరీ, ముద్దాడ గౌరి, బోట్ల నాగేశ్వరరావు, ముద్దాడ త్రినాధరావు, మక్క నారాయణరావు, పందూరి అప్పారావు, పడాల అప్పన్న, సిగడాపు గోవిందరావు, సొంటేనా శంకర్, ఎన్ని జనార్ధణరావు, గుణుపూర్ భాస్కరరావు, లెంక లక్ష్మం నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం







## రేపటి నుంచి..
# కొత్తమ్మ తల్లి జాతర



* మూడు రోజులు పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహణ
* ముస్తాబైన ఆలయం
* విద్యుద్దీపాలతో ధగధగలాడుతున్న కొత్తపేట
* మూడు రోజులు పాటు భక్తులకు ఉచిత అన్నదానం, ప్రసాదం పంపిణీ
* ఆకట్టుకోనున్న సాంస్కృతిక ప్రదర్శనలు
* రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు
* జిల్లా నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సు సదుపాయం
* 800 మంది పోలీసులతో బందోబస్తు
* 23 నుంచి హెలికాప్టర్ రైడ్

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 21(వార్త):** ఉత్తరాంధ్రుల కల్పవల్లి కోట బొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ జాతర ఉత్సవాలు గురువారం నాటితో ముగియనున్నాయి. ఈ యేడాది ఈ ఉత్సవాలు రాష్ట్ర స్థాయి ఉత్స వాలుగా ప్రభుత్వం ప్రకటించటంతో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో పాటు అన్ని శాఖల అధికారులు, టీడీపీ నేతలు తదితరుల పర్యవేక్షణలో గ్రామపెద్దలు సూచనలు, సహాయసహకారాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ నిర్వహిస్తున్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే కొత్తమ్మతల్లి ఉత్సవాలు రాష్ట్ర స్థాయి ఉత్సవాలుగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించటంతో ఈ యేడాది భారీ ఏర్పాట్లు చేశారు. కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో ఆర్టీసి కాంప్లె క్స్ నుండి రెండు కిలోమీటర్లు పొడవునా కొత్తపేట వరకు విద్యుత్ దీపా లంకరణలతో ముస్తాబు చేశారు. లైటింగ్‌తో కూడిన వెంకటేశ్వర ఆలయం, కొత్తమ్మతల్లి ఆలయం వంటి భారీ కటౌట్లు చూపరులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు దేవస్థానం ఉచిత ప్రసాదాలను పంపిణీకి ఏర్పాట్లు, ఉచిత భోజన సౌకర్యం కల్పించనుంది. ఉత్తరాంధ్ర జిల్లా ల్లోనే ప్రావీణ్యం పొందిన కబడ్డీ, సంగిడి రాళ్లు, ఈడ్పురాయి, ఉలవల బస్తాలు పోటీలు సోమ, మంగళ, బుధవారాల్లో జరుగుతాయి. అలాగే పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి ప్రత్యేక బస్సులు ఈ మూడు రోజులు పాటు నడుపు తుంది. అలాగే వైద్యశాఖ వారు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జైంట్‌వీల్, కొలంబో, బ్రేక్ డ్యాన్స్, టోరాటోరా, మోటార్ సైకిల్, కారు విన్యాసాలు వంటివి ఎంతగానో ఆకట్టుకుంటుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో సుమారు 800 పోలీసులతో గట్టి పోలీసు బందోబస్తును జిల్లా పోలీసు అధికారులు ఏర్పాటు చేశారని ఎస్ఐ సత్యన్నారాయణ తెలిపారు. ఎటువంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా 9440795835, 08942238633 నెంబర్లుకు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాలలో భాగంగా నాలుగు రోజుల పాటు జరగనున్న బాలికలు, పురుషుల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కబడ్డీ పోటీలను జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు వై.వెంకన్న చౌదరి, ఆర్డీవో ఎం. క్రిష్ణమూర్తి ప్రారంభించారు. తొలుత బాలికల కబడ్డీ పోటీలు ప్రకాశం, నెల్లూరు జట్ల మధ్య , అనంతపురం, విజయనగరం జట్ల మధ్య పురుషుల కబడ్డీ పోటీలు జరిగాయి. రాష్ట్ర స్థాయిలో 12 జిల్లాల బాలికల కబడ్డీ జట్లు, 21 పురుషుల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని, స్నేహభావాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్.వి. ఎన్.శ్రీధర్ రాజా, తాసిల్దార్ ఆర్.అప్పల రాజు, ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, నెహ్రూ యువజన సహాయ సంచాలకులు వెంకట్ ఉజ్వల్, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఏ.చిరంజీవ రావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవ రావు, బోయిన రమేష్, డీఎస్పీ లక్ష్మణరావు, జిల్లా కబడ్డీ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆర్. అప్పలస్వామి, క్రీడాభిమానులు, పాల్గొన్నారు.

## 23 నుంచి హెలికాప్టర్ రైడ్

కొత్తమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా ప్రజల కోసం హెలికాప్టర్ టూరిజం ప్రత్యేకంగా అందుబాటులోకి రానుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కృషితో ఈ అవకాశం లభించనుందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్ ఆదివారం తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వాతావరణ పరిస్థితులను బట్టి హెలికాప్టర్ రైడ్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. పర్యాటకుల కోసం నామమాత్రపు టికెట్ ధర రూ.2,000గా నిర్ణయించామన్నారు. టికెట్ల విక్రయం 22వ తేదీ నుండి స్థానిక వంశధార హైస్కూల్‌లో ప్రారంభం కానుంది. రోజుకు గరిష్టంగా 40 ట్రిప్పులు మాత్రమే ఉండటం వల్ల 240 మందికి అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రోజుకు 250 టికెట్లు విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ సువర్ణావకాశాన్ని భక్తులు, పర్యాటకులు తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు.









## సీసీ కెమోరాల నిఘాలో ఉత్సవాలు

కొత్తమ్మతల్లి ఉత్సవాలు సీసీ కెమెరాల నిఘాలో భారీ బందోబస్తు మధ్య నిర్వహించటం జరుగుతుందని టెక్కలి రూరల్ సీఐ కె.శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరైన నేపథ్యంలో 800 మంది పోలీసులు, 40 ఎస్ఐలు, 15 సిఐలు, నలుగురు డీఎస్పీలతో పాటు 6 మొబైల్ టీంలతో కూడిన భారీ బందోబస్తు మధ్య ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుందని, ఉత్సవాలకు వచ్చే భక్తులు వారికి కేటాయించిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. గ్రామంలో ఉన్న వాహనదారులు కూడా ఈ మూడు రోజులు మెయిన్‌రోడ్డుపై తిరగనివ్వబోమని, దీనికి ప్రజలు, భక్తులు తమకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ సత్యన్నారాయణ ఉన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546